# విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన ఉండాలి

రేపల్లె: ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్యంపై అవగాహన కలిగి వుండాలని డాక్టర్ ఫణిభూషణ్ అన్నారు. సోమవారం ఎంసీఏ హాలులో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్న బాలికలు, బాలురు ఆరోగ్య సమస్యలను చెప్పుకోలేక సతమతమవుతుంటారని, అలాంటి సమస్యలున్నప్పుడు తల్లిదండ్రులతో, స్నేహితులకో చెప్పిసమస్య పరిష్కారం అయ్యేలా ధైర్యంతో ముందుకురావాలని సూచించారు. ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ వహిస్తే చిన్న జబ్బులు పెద్దవిగా అయ్యే ప్రమాదం వుందని, దీనిని విద్యార్థులు గమనించాలన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థిని, విద్యార్థుల వయస్సును బట్టి, వారికి ఏ సమయంలో ఏమి అవసరం అవుతుందని, ఆరోగ్య విషయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశంపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని కోరారు. విద్యారంగంతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. కార్యక్రమంలో పరుచూరి శ్రీనాథ్, డాక్టర్ ప్రకాశరావు, పరుచూరి రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఫణిభూషణ్

ఆంధ్రజ్యోతి 30-7-2013

# శ్రమిస్తే ఏదైనా సాధ్యమే





సదస్సుకు హాజరైన విద్యార్థినులు, సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ డాక్టర్ ఫణిభూషణ్

రేపల్లె రూరల్, న్యూస్‌లైన్

సాక్షి e-paper

**ఎన్‌ఆర్ఐ మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఫణిభూషణ్**

పట్టుదలతో శ్రమిస్తే సాధించలేనిది ఏదీ ఉండదని గుంటూరు ఎన్‌ఆర్ఐ మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఫణిభూషణ్ తెలిపారు. చదువులో ఒత్తిడి అధిగమించి విజయం సాధించడం ఎలా... అనే అంశంపై ఎంసీఏ ఆధ్వర్యంలో సోమవారం గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో విద్యార్థులకు సదస్సు నిర్వహించారు. ఫణిభూషణ్ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కష్టపడనిదే ముందుకు సాగలేరని తెలిపారు. బిడియాన్ని వీడి ధైర్యంగా దూసుకెళ్లాలని తెలిపారు. అపోహలు అనర్థాలకు దారితీస్తాయని చెప్పారు. మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని చెప్పారు. ప్రతి సమస్యకు పరిష్కారం, సమాధానం ఉంటాయని తెలిపారు. చిన్నచిన్న సమస్యలతో కుంగిపోకుండా పరిష్కారానికి మార్గం వెతకాలన్నారు. జ్ఞాపకశక్తి పెరుగుదలకు ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలన్నారు. పాఠ్యాంశాల్లో తలెత్తే ప్రశ్నలను నిర్భయంగా అధ్యాపకులను అడిగి తెలుసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పారు. సదస్సులో ఎంసీఏ ఉపాధ్యక్షుడు డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు, ఎడ్యుకేషన్ విభాగం కార్యదర్శి ప్రబల సుబ్రహ్మణ్యం, ఎం.శ్రీనివాసరావు, వడ్లమూడి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.